# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 119 ప్రకాశం, గురువారం 29- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349


## పొగాకు బ్యారెన్లుదగ్ధం



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,,** మండలంలోని చుండిలో రెండు పొగాకు బ్యారన్ ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో బుధవారం దగ్ధం అయ్యాయి.గ్రామానికి చెందిన ఇరపనిమాలకొండయ్య,ఇరపని రమణయ్య లకు సంబంధించిన రెండు బ్యారన్ లలో ఆరుదల దశలో కర్ర జారి మొద్దు గొట్టం మీద పడడంతో మంటలు చెలరేగి రెండు బ్యారన్ లు పూర్తిగా దగ్ధమైనాయి. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు పది లక్షల మేర నష్టం వాటినట్లు ఇరపని మాల కొండయ్య,రమణయ్యలు తెలిపారు.

## అజిత్ పవర్ మృతి బాధాకరం!



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి ,** నేషనల్ లిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందటం దిగ్భ్రాంతికి గురి చేసిందని నేషనల్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ వర్కర్స్ బోర్డు అధ్యక్షురాలు షేక్ సిద్ధాంబిఅన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. రాజకీయ నేతగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని ఎంతటి దుర్ఘటన జరగటం కలచివేసిందని పేర్కొన్నారు. రాజకీయ రంగంలో ఒక కొత్త ఒరవడి ని తీసుకువచ్చి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. అజిత్ పవర్ లాంటి రాజకీయ నేత మరొకరు ఉండబోరని అన్నారు. దేశ రాజకీయాల్లో కూడా తనదైన శైలిలో చక్రం తిప్పిన గొప్ప నాయకుడిని కొనియాడారు ఆయన మృతి బాధాకరమని ఆవేద వ్యక్తం చేశారు. ఎస్సీఈఎస్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి బుచ్చేశ్వర్ రావు మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రజలు ఒక గొప్ప నాయకున్ని కోల్పోయారని అన్నారు. ఆయనకు ఘనంగా నివాళులర్పించడం ద్వారా ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్సిపి లీడర్ మధు యాదవ్ రాజలక్ష్మి , అఖిల్ అలాగే మద్దాలి శ్రీధర్ రమేష్ బాబు ,ఎస్ కే కాసిం వలి పాల్గొన్నారు.

## ఈ పంటను నమోదు చేయించుకోవాలి! ఏవో కె వి శేషారెడ్డి



**వలేటివారిపాలె క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి** మండలంలోని మండలం లోని శాకవరం రైతు సేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి బుధవారం నిర్వహించారు. అయన రైతులను ఉద్దేశిస్తూ గ్రామం లోని రైతులందరు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా ప్రతి పంటను ఈ పంట లో నమోదు చేసుకోవాలని సూచించారు .ప్రతి రైతు రైతు గుర్తింపు కార్డు కార్డు కోసం తమ రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది వంశీ కృష్ణ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమీపంలో పాటించకపోతే చర్యలు

### ఎంపీడీవో వై శంకర రావు




**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని చుండి సచివాలయంను ఎంపీడీవో వై.శంకర రావు బుధవారం తనిఖీ చేశారు. సచివాలయము పరిశీలన,ఇంటి పన్ను వసూలు, యు ఎఫ్ ఎస్ సర్వే, సిటిజన్ ఈ కె వై సి తదితర వాటిని గురించి సదరు సర్వే లను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందినీ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సమీపాలను పాటించాలని చెప్పారు.ఇంటి పన్నుచాలా వెనుక బడి ఉందని పబ్లిక్ అందుబాటులో వున్న సమయంలో ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....**ఈరోజు ఒంగోలు బార్ అసోసియేషన్ కు విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయవాది చిట్టా ఊరు. నాగేశ్వరరావు ,కి ఘన స్వాగతం పలికిన ఒంగోలు బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ గతంలో చిట్టా ఊరు నాగేశ్వరరావు , డిసిప్లినరీ కమిటీ చైర్మన్ గా గవర్నమెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మరియు బార్ కౌన్సిల్ మెంబర్ గా అనేక సేవలు చేయటం జరిగింది ఇప్పుడు జరుగుతున్న బార్ కౌన్సిల్ ఎలక్షన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో పోటీ కోసం బరిలో ఉన్నారు. సీరియల్ నెంబర్ 56 గా నిర్ణయించడం జరిగింది. అడ్వకేట్స్ అభ్యున్నతికి ఎప్పుడు ముందుండే సి.ఎన్.ఆర్. ,కి ఓటు వేసి, గెలిపించాలని ప్రార్ధన. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు ,కి సన్మానం చేయడం జరిగింది. ఈ హైకోర్టు న్యాయవాది మన్నం సుధీర్ కుమార్ తో పాటు ఒంగోలు బార్ అసోసియేషన్ మెంబర్స్ వేణు, ఉస్మాన్, బాలాజీ సింగ్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.....

## కామేపల్లి శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా పోటు పెదబాబు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**కామేపల్లి గ్రామంలో ఉన్న ప్రముఖ అమ్మవారి ఆలయం శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి ఆలయ చైర్మన్ కామేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పోటు శ్రీనివాస మురళి బాబు( పెదబాబు)ను నియమిస్తూ దేవాదాయ శాఖ నుంచి బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో అమ్మవారి ఆలయ చైర్మన్ గా తనను నియమించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి బాలశ వీరాంజనేయ స్వామి,మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య కి, దేవాదాయ శాఖ మంత్రిఆనంరామనారాయణరెడ్డి, ఆయన ధన్యవాదాలను తెలిపారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి గ్రామస్తుల భక్తుల సహకారంతో తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు ఆయనకు శుభాకాంక్షలను తెలిపారు.

## మార్కాపురం పట్టణఆర్టీసీ బస్టాండ్ దొంగలు పడ్డారు..




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా .....**ఐదుగురు ప్రయాణికుల నుండి చోరీ చేసిన దొంగలు సుమారు లక్షక పైగా చోరీ గురైనట్టు బాధితులు ఆవేదనయదేచ్చగా ఆర్టీసీ బస్టాండులో చోరీలు

బస్సులు ఫుల్... అధికారుల పర్యవేక్షణ నిల్.

బస్టాండులో వినపడని అనౌన్స్మెంట్లు.... గ్రామీణ ప్రయాణికులకు ఇబ్బందులు.

డ్రైవర్ల... కండక్టర్ల కష్టాలు దేవుని ఎరుక....

## మార్కాపురం పట్టణంలో దొంగలు రెచ్చిపోతున్న సంఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి.




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.,...**మార్కాపురం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు దొంగలు చేతివాటం ప్రదర్శించారు.

ఇద్దరూ ప్రయాణికుల నుండి సుమారు 65 వేల రూపాయలు దొంగిలించినట్లు పోలీసులకు తెలిపిన బాధితులు.

బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పట్టణ ఎస్సై సైదుబాబు...

## డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....**మార్కాపురం / కంభం : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో కంభం, మార్కాపురం జిల్లాల్లోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ (6,7,8,9,10 తరగతులు) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రవేశ పరీక్షకు సంబంధించి పూర్తి వివరాలు, అర్హతలు, తేదీలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వెబ్‌సైట్ : https://apbragcet.apcfss.in/

దరఖాస్తు చివరి తేదీ : 19-02-2026

వివరాల కోసం:

9849281272, 9959843886

ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఓ, ప్రకాశం జిల్లా మరియు కంభం గురుకుల ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు....

# పొగాకులో క్యూరింగ్, గ్రేడింగ్, రైతులకు శిక్షణ కార్యక్రమం



"క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,నందనవనం" గ్రామంలో పొగాకు రైతులకు పొగాకులో ఆకు రెలుపులు, క్యూరింగ్, గ్రేడింగ్,గురించి అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పొగాకు బోర్డు అధికారులు కంపెనీల ప్రతినిధులు పొగాకు తోటలను పోగాకు
క్యూరింగులుఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 26పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి వి. శివ కుమార్ ది గ్రేట్ మాట్లాడుతూపూర్తిగా పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే తుంచి అల్లి బ్యారనల్లో అమర్చవలెను అని చెప్పారు. టార్పలిన్ పట్టలను ఉపయోగ వలిసినదిగా తేలియబరచడమైనది. దీని వలన ఇతర అన్యపదార్థలు రాకుండా జాగ్రత్త పడవచ్చును .అని పేర్కొన్నారు.లి పచ్చి ఆకులను ఎండ తగలకుండా జాగ్రత్త పడవలెను.ఆకులు అల్లినప్పుడు ఎక్కువగా పండిన ఆకులు, పక్వానికి రాని ఆకు పచ్చని ఆకులు విడివిడిగా కర్రలకు అల్లుకోవాలి. పచ్చి ఆకులు నేల పై కాకుండా టార్పలిన పట్టలపై దించి అల్లుకోవాలి .పొగాకు క్యూరింగ్ లో తీసుకోవాలసిన మొలకువలు అనగా బ్యారన్ లో లీకేజీలు లేకుండాచూసుకోవాలి, పొగాకు గొట్టాలపై ఇనుప జాలి అమర్చడం (అగ్ని ప్రమాదం నిరూరించవచ్చు) బ్యారెన్ లో ఉష్ణోగ్రత తెలియజేసే క్యూరోమిటర్ ను ఏర్పాటు చేయాలి ఎట్టి పరిస్థితులలోను బ్యారన్ పరిమితికి మంచి కర్రలు ఎక్కించకూడదు పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్ అప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలు, ,పొగాకులో ఇతర అన్యపదార్థాలు కలవకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి నందనవనం గ్రామ రైతులకు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఐ టి సి ప్రతినిధి కె.విజయ్ , రత్నం ,జి. పి. ఐ. ప్రతినిధి గోపి, సుబ్బారాయుడు , పి.ఎస్.ఎస్. ప్రతినిధి రామాంజనేయులు ఎ.ఓ.ఐ. వెంకటేశ్వర్లు ,పొగాకు బోర్డు సిబ్బంది,నందనవనం రైతులు పాల్గొన్నారు.


# వైసీపీ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన టిడిపి నేతలు

లింగ సముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై, వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ చేసిన ఆరోపణలను లింగసముద్రం టిడిపి నేతలు తీవ్రంగా ఖండించారు. మంచి మనిషి, అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యేపై పసలేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.లింగసముద్రంలో బుధవారం టిడిపి నేతలు మీడియాతో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు పూరిమిట్ల గురునాథం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా నిరంతర అభివృద్ధి కనిపిస్తోందని, ప్రజల ఆశీర్వాదాలు ఆయనకి మెండుగా ఉన్నాయన్నారు. అలాంటి మచ్చలేని ఎమ్మెల్యేపై బుర్రా మధుసూదన్ ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, 2019– 24 మధ్య వైసీపీ చేసిన దోపిడీని ఆయన గుర్తు చేసుకుంటే బాగుంటుందని అన్నారు. కనిగిరిలో అన్నింటిలో అవినీతి చేసినందుకే, అక్కడినుంచి కందుకూరుకు ట్రాన్స్ఫర్ చేసిన సంగతి మరిచిపోవద్దని టీడీపీ నేతలు హెచ్చరించారు. వైసీపీ జడ్పిటిసి చెన్ను నళిని పద్మ, ఆమె భర్త ప్రసాద్ వ్యవహార శైలిపై టిడిపి నేతలు విరుచుకుపడ్డారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక భూములను కబ్జా చేశారని, బలవంతంగా ఆన్లైన్లో తమ పేర్లు మీద నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. చివరకు పీర్లచావడి స్థలాన్ని కూడా వదిలిపెట్టలేదన్నారు. గతంలో వీరు చేసిన ఆగడాలపై విచారణ జరిపితే, మరికొన్ని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.నా భూమిని కాజేసేందుకు జడ్పిటిసి దంపతుల కుట్ర – రైతు హనుమంతరావు..పెదపవని పంచాయతీలోని ముత్యాలపాడు పరిధిలో 863/1 సర్వే నెంబరులో 5.24 ఎకరాల భూమిని తాను కొనుగోలు చేసినట్లు రైతు గుండపుశెట్టి హనుమంతరావు మీడియాకు వివరించారు. 1995లో ఆదాల రేవతి దగ్గర నుంచి తాను కొనుగోలు చేశానని, అయితే గత వైసీపీ ప్రభుత్వం నుంచి ఆ భూమిని ఆక్రమించేందుకు జడ్పిటిసి



చెన్ను నళిని పద్మ దంపతులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రెండేళ్ల క్రితం తాను ఆ భూమిలో జామాయిల్ మొక్కలు వేయగా, జడ్పిటిసి మనుషులు వాటిని పీకివేసి, తనను చంపేందుకు ప్రయత్నించారని హనుమంతరావు తెలిపారు. తన ఫిర్యాదు మేరకు జడ్పిటిసి, వారి అనుచరులపై రెండు కేసులు కూడా నమోదయ్యాయని తెలిపారు. ఇంకా అనేక స్థలాలను ఆక్రమించిన చరిత్ర వారిదన్నారు. తనకు జడ్పిటిసి నుంచి ప్రాణహాని ఉందని, పోలీసులు, అధికారులు జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని హనుమంతరావు అభ్యర్థించారు. తన పొలాన్ని చదును చేసుకోవడంలో భాగంగానే కొంత మట్టిని తవ్వాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. అంతే తప్ప తన స్థలం నుంచి మట్టిని అక్రమంగా తరలించలేదన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, పార్టీ నాయకులు అడపా రంగయ్య, సోంపల్లి మనోహర్, షేక్ రఫీ, కరీముల్లా, గాలంకి ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, కిలారి కొండయ్య, బోయిళ్ళ కొండప నాయుడు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 37వ జాతీయ రహదారి భద్రతామాసోత్సవాలు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు , పట్టణంలోని లోని ప్రభుత్వ ప్రైవేటు వైద్యశాలలోమంచి ప్రదాత చట్టం(గుడ్ సమారిటన్ ల) గురించి అవగాహన కల్పిస్తు వాల్ పోస్టర్ ను అంటించారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ రహదారి ప్రమాదం జరిగినప్పుడు స్పాట్లో ఉన్న ప్రజల యొక్క సహాయం ఎంతో ముఖ్యమని కానీ దురదృష్టవశాత్తు ప్రతి నలుగురిలో ముగ్గురు సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారు దానికి కారణం వారిలో మానవత్వం లేక కాదు సహాయం అందించిన తర్వాత హాస్పిటల్, పోలీసుల నుంచి గాని తర్వాత రోజులలో విచారణ కారణంగా కాని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్న భయం చేత మాత్రమేనని అన్నారు.

ఇప్పుడు అటువంటి భయం లేని పెట్టుకొని అవసరం లేదని సేవ్ లైఫ్ ఫౌండేషన్ అనే సంస్థ వారు ఓ పిల్ ద్వారా సుప్రీంకోర్టు వారికి దృష్టికి తీసుకురాగా మార్చి 30 2016ల సుప్రీంకోర్టు వారు మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవేస్ అథారిటీ (వారికి " రహ్ వీర్ ను అమలు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. ఈ యొక్క చట్టం గురించి ఎక్కువ మందికి తెలియదు అందువల్ల ఎక్కువ మందికి అవగాహన కలిగించే కార్యక్రమంలో ప్రభుత్వం వారు మొదటిసారిగా 2020 మార్చి 20 వ తేదీ "గా నిర్ణయించారనీ పేర్కొన్నారు. తద్వారా ప్రజలందరిలో అవగాహన కలిగి ప్రమాదాల బారిన పడిన వారికి తమ వంతు సహాయం ధైర్యంగా అందించి వారి ప్రాణాలు నిలుపగలుగుతారని తెలిపారు.అట్టివారికి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు రక్షణ ఉంటుందని తెలియపరచడమే ఈ గుడ్ సమారిటన్ లా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేసిన వ్యక్తులకు గౌరవ సూచికంగా ప్రభుత్వం వారి నుండి 25 వేల రూపాయలు పారితోషకంగా జిల్లా కలెక్టర్ మంజూరు చేయవచ్చుఅని వివరించారు. వారి సేవలు గుర్తిస్తూ వారికి ఒక యోగ్యత పత్రం జారీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డా ఇంద్రాణి , కోటిరెడ్డి నర్సింగ్ హోం డాక్టర్ సాకేత్ , ఆర్టీసీ ఎంఎఫ్, రవాణాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి అజిత్ పవర్ అకాల మృతి శోచనీయము!

కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త చింతర బోయిన నరేష్ కందుకూరు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందటం దిగ్భ్రాంతికి గురి చేసిందని కందుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త చింతర బోయిన నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ నేతగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని ఎంతటి దుర్ఘటన జరగటం కలచివేసిందని పేర్కొన్నారు. రాజకీయ రంగంలో ఒక కొత్త ఒరవడి ని తీసుకువచ్చి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. అజిత్ పవర్ లాంటి రాజకీయ నేత మరొకరు ఉండబోరని అన్నారు. దేశ రాజకీయాల్లో కూడా తనదైన శైలిలో చక్రం తిప్పిన గొప్ప నాయకుడిని కొనియాడారు ఆయన మృతి బాధాకరమని ఆవేద వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఒక గొప్ప నాయకున్ని కోల్పోయారని అన్నారు. ఆయనకు ఘనంగా నివాళులర్పించడం ద్వారా ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు.

# నూతన జాయింట్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలసిన మాజి ఎమ్మెల్యే అన్నా





క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా...మార్కాపురం పట్టణంలోని సబ్ కలెక్టర్ , కార్యాలయం నందు నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కావడంతో జాయింట్ కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పులి శ్రీనివాసులు(ఐఏఎస్) గారిని గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు శాలువ,బొకే తో సన్మానించడం జరిగింది.అన్నా వెంట పలువురు నాయకులు ఉన్నారు.....

# అజిత్ మరణం వెనుక కుట్ర ఉందంటూ ప్రచారం..



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 28, అబ్బాయి అజిత్ పవార్ మరణం వెనుక కుట్ర ఉందంటూ జరుగుతోందన్న ప్రచారంపై ఆయన బాబాయి, సీనియర్ రాజకీయ నేత శరద్ పవార్ స్పందించారు. అజిత్ మరణం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని, అది కేవలం ప్రమాదమేనని ఆయన పేర్కొన్నారు. దీనిని రాజకీయం చేయవద్దని శరద్ పవార్ విజ్ఞప్తి చేశారు. 'కొందరు ఈ ఘటనకు రాజకీయ రంగు పులిమేందుకు ప్రయత్నిస్తున్నారు.. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదు.. ఇది కేవలం ప్రమాదం మాత్రమే.. ఇది నాకు, మొత్తం మహారాష్ట్రకు తీవ్ర బాధ కలిగించింది. ఈ విషాదాన్ని రాజకీయం చేయవద్దని నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు. అజిత్ పవార్ విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో బాబాయి వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. అజిత్ పవార్ మరణంపై పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. విమానం కూలిన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని, సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని కమిటీతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. 'ప్రతిపక్ష రాజకీయ పార్టీల భవిష్యత్తు ఏమిటో నాకు తెలియదు, కానీ ఆయన అధికార పార్టీతోనే ఉన్నారు. అయితే, రెండు రోజుల క్రితం, పవార్ మహాయుతిని వీడటానికి సిద్ధంగా ఉన్నారని మరో పార్టీకి చెందిన ఒకరు ప్రకటన ఇచ్చినట్టు నాకు తెలిసింది, ఇప్పుడు ఈ రోజు ఇలా జరిగింది' అని ఆమె ఆరోపించారు.'సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సరైన విచారణ జరపాలని నేను డిమాండ్ చేస్తున్నాను. మాకు సుప్రీంకోర్టుపై మాత్రమే నమ్మకం ఉంది, మరే ఇతర సంస్థపైనా లేదు. అన్ని సంస్థలు పూర్తిగా రాజీపడిపోయాయి' అని వ్యాఖ్యానించారు. ఇటీవల వెలువడిన నివేదికలు అలాంటి అవకాశం ఉందని సూచిస్తున్నాయని పేర్కొంటూ, పవార్ తన బాబాయి శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ–ఎస్పీ)లో తిరిగి చేరడానికి సిద్ధమవుతున్నారని ఆమె తెలిపారు. అంతేకాకుండా, రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా పవార్ మరణం అకాల మరణమని, తీవ్ర దిగ్భ్రాంతికరమని అభివర్ణిస్తూ, దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఇక, అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది.

# సత్తాచాటిన రైతు బిడ్డలు

## గ్రూప్-2 ఉద్యోగాలు సాధించిన పలువురు అభ్యర్థులు




ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ బుధవారం విడుదల చేసిన గ్రూప్-2 తుది ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు సత్తాచాటారు. దాదాపు అందరూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ కుటుంబాల వారే. రావికమతం మండలం నుంచి ఏకంగా నలుగురు ఉద్యోగాలు సాధించడం విశేషం.

రావికమతం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తాజాగా విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో రావికమతం మండలానికి చెందిన నలుగురు అభ్యర్థులు విజయం సాధించారు. వీరిలో ఇద్దరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐలుగా, ఒకరు డిప్యూటీ ఎంపీడీవోగా, మరొకరు ఏఎస్ఓ (జీఏడీ)గా ఎంపికయ్యారు.

ఎక్సైజ్ ఎస్ఐగా..

రావికమతం మండలం గుమ్మాళ్లపాడు గ్రామానికి చెందిన సిద్దా రవి ప్రసాద్ ఏపీపీఎస్సీ గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్ఐగా ఉద్యోగం సాధించాడు. ఇతని తల్లిదండ్రులు సత్యారావు, వరలక్ష్మి వ్యవసాయదారులు. పదో తరగతి వరకు చినపాచిలలో, తరువాత ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ చదివాడు. తరువాత ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్‌లో చేరాడు. అక్కడ ఉద్యోగం చేస్తూనే గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యాడు. గ్రూప్-2 పరీక్షల్లో మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాడు.

డిప్యూటీ ఎంపీడీఓగా...

రావికమతం మండలం మర్రివలసకు చెందిన ఎలిశెట్టి రవి గ్రూప్-2లో అర్హత సాధించి డిప్యూటీ ఎంపీడీఓ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఏడో తరగతి వరకు మర్రివలసలో, ఆ తరువాత ఇంటర వరకు కొత్తకోట, డిగ్రీ నర్సీపట్నంలో పూర్తి చేశాడు. పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకొని మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-2 ఉద్యోగం సాధించాడు. ఇతని తల్లిదండ్రులు వరహాలు, పాప వ్యవసాయదారులు.

ఎక్సైజ్ ఎస్ఐగా..

రావికమతం గ్రామానికి చెందిన కాకర శ్రీను ఏపీపీఎస్సీ గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్ఐగా ఉద్యోగం సాధించాడు. డిగ్రీ వరకు చదివిన ఇతను ఉద్యోగ పోటీ పరీక్షల కోసం విశాఖ, హైదరాబాద్‌లలో శిక్షణ తీసుకున్నాడు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. శ్రీను తండ్రి సత్తిబాబు మూడేళ్ల క్రితం చనిపోయారు. తల్లి చిన్నమ్మలు అన్నీ తానై కుమారుడి ఉద్యోగ సాధనకు అండగా నిలిచింది.

ఏఎస్‌వోగా..

రావికమతం మండలం దొండపూడికి చెందిన గర్రెడ్డి సంతోషి గ్రూప్-2లో అర్హత సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (జీఏడీ) పోస్టుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం మాకవరపాలెం రెవిన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. తొలిప్రయత్నంలోనే గ్రూప్-2 ఉద్యోగం సాధించారు. ఇంజనీరింగ్ పట్టభద్రురాలైన ఈమె సొంతూరు నర్సీపట్నం మండలం సుబ్బరాయుడుపాలెం. భర్త గర్రెడ్డి గోపి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.

ఉద్యోగ సోపానంలో మరో మెట్టు ఎక్కిన కన్నతల్లి

దేవరాపల్లి, జనవరి 28 మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి కన్నతల్లి ఏపీపీఎస్సీ బుధవారం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటి, జీఏడీలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికైంది. తల్లిదండ్రులు ఆదిరెడ్డి నాయుడు, మహలక్ష్మి నిరక్షరాస్యులైనప్పటికీ కన్నతల్లితోపాటు మొత్తం ముగ్గురు కుమార్తెలను చదువులో ప్రోత్సహించారు. దీంతో వీరు బాగా చదువుకొని పోటీ పరీక్షల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. పెద్ద కుమార్తె విజయరామలక్ష్మి డివిజినల్ అకౌంట్స్ అధికారిగా, రెండో కుమార్తె సంధ్య డిప్యూటీ తహశీల్దారుగా, మూడో కుమార్తె అయిన కన్నతల్లి జౌళిశాఖ ప్రధాన కార్యాలయం (మంగళగిరి)లో అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఉద్యోగాలు చేస్తున్నారు. కన్నతల్లి ఇప్పుడు గ్రూప్-2 ద్వారా మరింత మెరుగైన ఉద్యోగం సాధించారు. తన గురువు, ఉత్తరాంధ్ర పట్టభద్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మార్గదర్శకంలో భవిష్యత్తులో గ్రూప్-1లో కూడా ప్రతిభ చూపి, డిప్యూటీ కలెక్టర్ కావడమే తన లక్ష్యమని ఆ సందర్భంగా ఆమె చెప్పారు.

గణపర్తి అభ్యర్థికి సబ్‌ట్రెజరీలో కొలువు

మునగపాక, జనవరి 28 మండలంలో గణపర్తి గ్రామానికి చెందిన కె.జయరాజు గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇతను పదో తరగతి వరకు గణపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ అనకాపల్లిలో చదివాడు. బీటెక్ పూర్తిచేసిన అనంతరం గ్రామ సచివాలయంలో ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం అచ్యుతాపురం మండలం చోడపల్లి సచివాలయంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తాజాగా ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో సబ్ ట్రెజరీలో సీనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు.

గ్రూప్-2లో విజేతగా నిలిచిన పంచాయతీ కార్యదర్శి

నాతవరం, జనవరి 28 మండలంలోని ఎంబీపట్నం పంచాయతీ గ్రేడ్-3 కార్యదర్శిగా పనిచేస్తున్న వై.రమణ ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా (ఆర్థిక శాఖ) ఎంపికయ్యాడు. విశాఖలోని ఆదర్శనగర్‌కు చెందిన ఇతను గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరిలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేశాడు. మరింత మెరుగైన ఉద్యోగం కోసం రెండేళ్లపాటు సెలవుపెట్టి గ్రూప్-2కు ప్రిపేర్ అయ్యాడు. 2024లో ప్రిలిమ్స్, గత ఏడాది మెయిన్ పరీక్షలు పూర్తయిన అనంతరం తిరిగి విధుల్లో చేరాడు. తాజాగా వెల్లడైన ఫలితాల్లో ఏఎస్ఐ పోస్టుకు ఎంపికయ్యాడు.

# ఉమ్మడి జిల్లాలోని పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,

క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....దొంగతనాల కట్టడితో పాటు చోరీ సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి. డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి చట్ట వ్యతిరేక/అసాంఘీక కార్యక్రమాల అడ్డుకట్ట వెయ్యాలి.

పెండింగ్ చీదీఔం ను ప్రత్యేక టీంతో త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాలి





విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారాలను మరియు సిబ్బంది అభినందించిన జిల్లా ఎస్పీ.

విధి నిర్వహణ లో అలసత్వం వహిస్తే... సహించేదిలేదు.

ఉమ్మడి ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలోని కనిగిరి సబ్ డివిజన్ లోపాటు ఒంగోలు, దర్శి డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో బుధవారం ఎస్పీ , జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ , ముఖ్యంగా గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, హత్య కేసులు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, రోడ్డు ప్రమాదాలు, దేవాలయాల వద్ద భద్రత ఎర్పాట్లు, అయా సబ్ డివిజన్ లోని సిసికెమెరాల పనితీరు, ఎన్ఫోర్స్మెంట్ మరియు ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితులు గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగ సొత్తు రికవరీ చేయాలని, అనుమానితుల వ్యక్తులను ఫింగర్ ప్రింట్ మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ సేకరించి తనిఖీ చేయాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి భాదితులకు న్యాయం చేకుర్చాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా (డ్రోన్ కెమెరాలతో) పెట్టి కట్టడి చేయాలి.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బ్లాక్ స్పాట్స్ పై దృష్టి సారించాలన్నారు. జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రహదారులపైన వాహనాలను నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే చీదీఔ వారెంట్స్ పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

పోలీస్ అధికారులు అందరూ తమ తమ పరిధిలో ఉన్న గ్రామాలను సందర్శించి అక్కడ ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరచూ నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అలాంటి ప్రాంతాలలో పోలీసు అధికారులు విజిబుల్ పోలీసింగ్ ను పెంచి ముందస్తుగానే నేరాలను నియంత్రించాలి. ా+=ా ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు.

సైబర్ నేరాల పై ప్రజలలో మరింత అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి స్కూల్ మరియు కాలేజీ విధ్యార్ధులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ప్రత్యేకదృష్టి కేంద్రకరించి, గంజాయి, డ్రగ్స్, గ్యాంబ్లింగ్, మట్కా శిబిరాల దాడులు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రతిరోజు వాహనాల తనిఖీలు, బీట్స్ , పెట్రోలింగ్ , చేపట్టాలని , బోర్డర్ చెక్ పోస్ట్ లలో నిత్యం నిఘా ఉంచి అక్రమరవాణా పై అడ్డుకట్ట వేయాలన్నారు.

గ్రామాలను , వార్డులను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎటువంటి తగాదాలు, మత ఘర్షణలు తదితర నేరాలపై పెప్పటికప్పుడు సమాచారం సేకరించి పై అధికారులకు తెలపాలి. గ్రామాలలో పల్లెనిద్ర చేయాలని అధికారులను ఆదేశించారు.

రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శక్తి యాప్ పై అవగాహన మరియు శక్తి కాల్స్ పై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు.

కెమెరాలు/డ్రోన్ ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేసి ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలు/చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు.బహిరంగ ప్రదేశాలలో గుర్తించి ప్రజల సహకారంతో వాటిని శుభ్రం చేయాలని ఆదేశించారు... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే... అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు...

ఈ సమావేశంలో ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, సబ్ డివిజన్ సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.....

# ఇనిమెర్లలో వైసీపీకి భారీ షాక్...

### 300 కుటుంబాలు వైసీపీకి 'గుడ్ బై'... టీడీపీలో చేరిక

### పసుపు రంగుతో పామూరులో కనిగిరి భారీ ర్యాలీ....





పామూరు, జనవరి 28, క్రైం కౌంటర్ పామూరు మండలం ఇనిమెర్ల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. గ్రామాభివృద్ధిని పూర్తిగా విస్మరించిన వైసీపీ పాలనకు నిరసనగా గ్రామానికి చెందిన 300 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుగ్గిరెడ్డి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇనిమెర్ల గ్రామానికి చెందిన 300 కుటుంబాలు బుధవారం భారీ వాహన ర్యాలీతో పామూరు -- కనిగిరి పట్టణానికి చేరుకుని పసుపు జెండాలతో కదం తొక్కాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వారి చేతుల మీదుగా కండువాలు కప్పించుకొని అధికారికంగా టీడీపీలో చేరారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుగ్గిరెడ్డి జీవన్ రెడ్డి ,సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ బొమ్మన శ్రీనివాసులు రెడ్డి, గ్రామానికి చెందిన 8 మంది వార్డు సభ్యులు పాల్గొని వైసీపీని వీడి టీడీపీకి మద్దతు ప్రకటించారు. గ్రామాభివృద్ధి పేరుతో ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వారు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇకపై ప్రజల పక్షాన నిలబడే పార్టీగా తెలుగుదేశం పార్టీనే తమ ఆశ్రయమని వారు స్పష్టం చేశారు.ఈ చేరికలతో పామూరు మండలంలో టీడీపీ బలం మరింత బలం పెరిగిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, పావురం మండల టిడిపి మాజీ అధ్యక్షుడు పువ్వడి వెంకటేశ్వర్లు, ఇన్నిమెర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ బడ్జెట్ సందడి: ఫిబ్రవరి 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు!

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 28, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. వచ్చే నెల ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ఈ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం అధికారికంగా నిర్ణయించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యాల దిశగా ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. పాలనా పరమైన నిర్ణయాలతో పాటు పలు కీలక బిల్లులపై కూడా ఈ సభలో చర్చ జరిగే అవకాశం ఉంది.ఈ సమావేశాల్లో అత్యంత ప్రధానమైన ఘట్టం ఫిబ్రవరి 14న ఆవిష్కృతం కానుంది. ఆ రోజున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో, సామాన్యుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు అందరిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. కేటాయింపులు ఏయే రంగాలకు ఎక్కువగా ఉంటాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సినిమా



## హీరో సూర్య గురించి షాకింగ్ విషయం బయట పెట్టిన జ్యోతిక

సినిమా ఇండస్ట్రీలో ప్రేమించి పెళ్లి చేసుకున్న జంటల్లో సూర్య, జ్యోతిక జోడీ జోడీ కూడా ఒకరు. పలు సినిమాల్లో హీరో, హీరోయిన్లుగా నటించిన వీరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. సుమారు 20 ఏళ్లుగా అన్యోన్యంగా ఉంటూ నేటి యూత్ కు రిలేషన్ షిప్ పాఠాలు నేర్పిస్తున్నారు. ఆ మధ్యన ఈ దంపతుల గురించి విడాకుల వార్తలు వచ్చినా అవి రూమర్లేనని తేలిపోయాయి. సూర్య -- జ్యోతిక దంపతులకు దియా అనే కూతురు, దేవ్ అనే కొడుకు ఉన్నారు. ప్రస్తుతం వీరి ఆలనా పాలనా చూసుకుంటూనే అడపాదడపా సినిమాల్లో నటిస్తోంది జ్యోతిక. అయితే చేతికొచ్చిన సినిమాలన్నీ కాకుండా స్టోరీ బేస్డ్ మూవీస్ నే ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. ఇక సూర్య పాన్ ఇండియా సినిమాలతో బిజీ బిజీగా ఉంటున్నాడు. ప్రస్తుతం ముంబైలోనే కాపురముంటోన్న సూర్య, జ్యోతిక ఇటీవల తమ 19వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఈ దంపతులకు మ్యారేజ్ యానివర్సరీ విషెస్ తెలిపారు. ఈ నేపథ్యంలో సూర్య గురించి జ్యోతిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అదేంటంటే..

'నా భర్త సూర్య నాతో స్నేహంగా ఉంటారు. ప్రేమగా చూసుకుంటారు. నాకు చాలా గౌరవం కూడా ఇస్తారు. అది నాకు చాలా ఇష్టం. కానీ మా ఆయనకు ఒక చెడ్డ అలవాటు ఉంది. అది మాత్రం నాకు అసలు నచ్చదు. ఆయన బాత్రూంలో ఎక్కువ సమయం గడుపుతారు. ఈ అలవాటును మాత్రం నేను సహించలేను. దీనికోసం మేం తరచూ గొడవలు కూడా పడతాం' అని జ్యోతిక చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ బాగా వైరలవుతున్నాయి.





## ఎన్నో అనారోగ్య సమస్యలకు రామబాణం.

మన శరీరం అనేక కోట్ల కణాలతో కూడిన అవయవాల సముదాయం. కణాలు ఆరోగ్యంగా ఉంటేనే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కణాలు దెబ్బతినకుండా రక్షించుకోవడానికి, రిపేర్ చేసుకోవడానికి, శుభ్రం చేసుకోవడానికి యాంటీ ఆక్సిడెంట్లు అత్యంత కీలకమైనవి. అయితే, వండిన, వేయించిన, నిల్వ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ వంటి వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల శాతం బాగా తగ్గిపోతుంది. దీనివల్ల కణాలు బలహీనపడి, జబ్బుల బారిన పడే అవకాశం పెరుగుతుంది. అలాంటి వాటికి రిపేర్ చేయడానికి మునగాకు పొడి.. రామబాణంలా పనిచేస్తుందంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. మునగాకు పొడి.. ఐరన్, కాల్షియం, విటమిన్లు (ఏ, సి, ఇ), యాంటీఆక్సిడెంట్లతో నిండిన అద్భుతమైన పోషకాహారం. ఇది రక్తహీనతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. లైంగిక సమస్యలను దూరం చేస్తుంది. షుగర్ కంట్రోల్, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ మెరుగుపరచడం, చర్మం, జుట్టు సంరక్షణకు సహాయపడుతుంది. మునగాకు పొడి ఈ యాంటీ ఆక్సిడెంట్ల లోపాన్ని తీర్చడానికి అద్భుతమైన పరిష్కారం. మునగాకులో క్వెర్సటిన్, క్లోరోజెనిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. 2014లో పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, రోజుకు 14 గ్రాముల (7 గ్రాములు ఉదయం, 7 గ్రాములు సాయంత్రం) మునగాకు పొడిని మూడు నెలల పాటు తీసుకుంటే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ నిల్వలు 44% పెరుగుతాయి. ఇది కణాలను జబ్బుల బారి నుండి రక్షించడంలో, వాటిని రిపేర్ చేయడంలో దాదాపు 50% సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ అద్భుతమైన ప్రకృతి ప్రసాదాన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా మనం ఆరోగ్యంగా జీవించవచ్చంటున్నారు.

అయితే, ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల నిల్వలను బాగా తగ్గిస్తున్నాయి. ఈ లోపాన్ని తీర్చి, యాంటీ ఆక్సిడెంట్లను శరీరంలో పెంచడానికి మునగాకు పొడి అద్భుతంగా ఉపయోగపడుతుంది.

మునగాకు పొడిని వివిధ రకాలుగా ఆహారంలో భాగం చేసుకోవచ్చు:

మునగాకు పొడిని.. స్నాక్స్, టిఫిన్, అన్నంలో కలుపుకుని తీసుకోవచ్చు..


అలాగే.. మునగాకు పొడిని ఒక కప్పు లేదా రెండు కప్పుల నీటిలో వేసి మరిగించి డికాషన్ లాగా తాగొచ్చు.. దానికి తేనె, నిమ్మరసం కలుపుకుంటే పోషక విలువలు పెరుగుతాయి.

మునగాకు పొడిని దోరగా వేయించి, కారప్పొడి లాగా తయారుచేసుకుని రోజూ భోజనాల్లో అన్నంతో పాటు తీసుకోవచ్చు.

మునగాకు పొడిని వంటలలో, కూరలలో, ఫ్రైలలో ఉడికేటప్పుడు కూడా వేసుకోవచ్చు.

ఇంకా ఆకుల రసం .. చట్నీ, కషాయం కూడా తీసుకోవచ్చు..

నోట్.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే.. ముందుగా ఆరోగ్య నిపుణులను సంప్రదించి.. మునగాకును ఉపయోగించడం మంచిది.



## వావ్ రోజుకో చిన్న ముక్క అల్లం తింటే ఇన్ని లాభాలా..

అల్లం వంటలకు కేవలం మంచి రుచిని ఇవ్వడమే కాదు.. ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అల్లంలో ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు అల్లంతో చెక్ పెట్టొచ్చు. జలుబు, దగ్గు, తలనొప్పి, మైగ్రేన్, నడుంనొప్పి, వెన్నుపూస నొప్పి, మోకాలి నొప్పులు, జాయింట్ పెయిన్స్ వంటి సమస్యలను తగ్గించడానికి అల్లం మంచి మెడిసిన్. ఆకలిని పెంచడంలో అల్లం బాగా సహాయ పడుతుంది. ముఖ్యంగా కీమోథెరపీ, రేడియోథెరపీ, క్యాన్సర్ బాధితులకు ఆకలి తగ్గిపోతుంది. అల్లం రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుంది. చర్మాన్ని మెరిసేలా చేసి, జుట్టును బలంగా, ఒత్తుగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో కూడా ఇది ఎంతో సహాయపడుతుంది. ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఈ సహజ ఔషధాన్ని మీ రోజువారీ జీవనశైలిలో చేర్చుకోవడం మంచిది. అలాగే ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి కొన్నిసార్లు ఆకలిగా అనిపించదు. ఇందులో నొప్పి, వాపును తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. రోజుకు 2 నుంచి 5 గ్రాముల అల్లంను రెండు వారాల పాటు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

అల్లం జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదనపు కొవ్వును కరిగించి బరువు తగ్గడంలో సహాయపడుతుందే కాకుండా, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించి డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుందిఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం తినడం లేదా అల్లం నీరు తాగడం శరీర డిటాక్స్‌కు సహాయపడుతుంది. ఒక నెలపాటు ప్రతిరోజూ అల్లం తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అల్లంలోని పదార్థాల వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్‌ల పరిమాణం తగ్గుతుంది.

## దుబే దంచికొట్టినా.. వైజాగ్‌లో పోరాడి ఓడిన భారత్..

సిరీస్‌లోని నాల్గవ ౨20× మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారత్‌పై 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. బుధవారం 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 18.4 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది. విశాఖపట్నంలో జరిగిన విజయంతో, న్యూజిలాండ్ సిరీస్‌లో 1-3 సాధించింది. చివరి మ్యాచ్ జనవరి 31న తిరువనంతపురంలో జరుగుతుంది.

శివమ్ దూబే 23 బంతుల్లో 65 పరుగులు చేసి ఇన్నింగ్స్ ఆడాడు. రింకు సింగ్ 39, సంజు సామ్సన్ 24 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ రెండంకెల మార్కును దాటలేకపోయారు. న్యూజిలాండ్ తరఫున కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 4 వికెట్లు పడగొట్టగా, జాకబ్ డఫీ, ఇష్ సోధి చెరో 2 వికెట్లు పడగొట్టారు. మ్యాట్ హెన్రీ, జాక్ ఫౌల్కేస్ చెరో వికెట్ పడగొట్టారు. ఒక బ్యాట్స్‌మన్ రనౌట్ అయ్యాడు.

అంతకుముందు, టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. టిమ్ సీఫెర్ట్ 62, డెవాన్ కాన్వే 44 పరుగులు చేశారు. కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

రెండు జట్ల ప్లేయింగ్-11

భారత్: అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకు సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్.

న్యూజిలాండ్: డెవాన్ కాన్వే, టిమ్ సీఫెర్ట్ (వికెట్ కీపర్), రాచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్, మార్క్ చాప్మన్, మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), జాక్ ఫౌల్క్స్, జాకబ్ డఫీ, ఇష్ సోధి, మాట్ హెన్రీ.



## అభిషేక్ శర్మ 'గోల్డెన్ డక్'.

న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లోని నాల్గవ మ్యాచ్‌లో టీం ఇండియా డేంజరస్ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాట్ నిశ్శబ్దంగా ఉండిపోయింది. విశాఖపట్నంలోని క్రికెట్ స్టేడియంలో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో, అభిషేక్ మొదటి బంతికే గోల్డెన్ డక్ తో పెవిలియన్‌కు చేరాడు. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ ఆఫ్ స్టంప్ వెలుపల బంతితో అతన్ని అవుట్ చేశాడు. అభిషేక్ పెద్ద షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. కానీ క్యాచ్ అవుట్ అయ్యాడు. దీంతో, అతను ఒకేసారి రెండు అవమానకరమైన జాబితాలలో చేరాడు.

4 మ్యాచ్‌ల్లో 2 గోల్డెన్ డక్‌లు..

ఈ సిరీస్ అభిషేక్ శర్మకు ఒడిదుడుకులతో నిండి ఉంది. అతను బాగా ఆడినప్పుడల్లా, అతను పెద్ద స్కోరు సాధించాడు లేదా గోల్డెన్ డక్‌గా అవుట్ అయ్యాడు. మొదటి, మూడవ మ్యాచ్‌లలో అభిషేక్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో జట్టుకు బలమైన ఆరంభం ఇచ్చినప్పటికీ, రెండవ, నాల్గవ మ్యాచ్‌లలో అతను తన మొదటి బంతికే అవుట్ అయ్యాడు. ఇది సిరీస్‌లో అతని రెండవ గోల్డెన్ డక్. మిగిలిన రెండు మ్యాచ్‌లలో, అతను 35 బంతుల్లో 84 పరుగులు, 20 బంతుల్లో 68 పరుగులు చేసిన పేలుడు ఇన్నింగ్స్ ఆడాడు.

ఈ అవమానకరమైన జాబితాలో..

అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో ఇన్నింగ్స్ తొలి బంతికే ఔటైన భారత ఓపెనర్ల జాబితాలో అభిషేక్ ఇప్పుడు చేరాడు. కేఎల్ రాహుల్, పృథ్వీ షా, రోహిత్ శర్మ, సంజు సామ్సన్ ఈ జాబితాలో ఉన్నారు. గత మ్యాచ్‌లో ఇన్నింగ్స్ తొలి బంతికే సంజు సామ్సన్ ఔటయ్యాడు. అయితే, ఈసారి అభిషేక్ మొదటి బంతికే స్ట్రైక్ తీసుకోవాలని నిర్ణయించుకుని తన వికెట్ కోల్పోయాడు.

అదనంగా, అభిషేక్ శర్మ ఇప్పుడు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో అత్యధిక గోల్డెన్ డక్‌లు సాధించిన భారత ఓపెనర్ల జాబితాలో చేరాడు. ఇది అతని రెండవ గోల్డెన్ డక్. కేఎల్ రాహుల్, సంజు సామ్సన్ కూడా రెండుసార్లు ఈ ఘనతను సాధించారు. అదే సమయంలో రోహిత్ శర్మ మూడు గోల్డెన్ డక్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. భారత జట్టు ఇప్పటికే సిరీస్‌ను గెలుచుకుంది. కానీ నాల్గవ మ్యాచ్‌లో అభిషేక్ పేలవమైన ప్రదర్శన జట్టు యాజమాన్యానికి ఆందోళన కలిగించే విషయం కావొచ్చు. అభిషేక్ 2025లో లలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించాడు. కానీ ఈ సిరీస్‌లో అతని స్థిరత్వం ప్రశ్నార్థకంగా ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com